మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 5 ఫిబ్రవరి 2026

6 పేజీలు

క్యాన్సర్‌పై భయాన్ని విడిచిపెట్టి ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవాలి

- తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్ కు పూర్తి నయం సాధ్యం
- తిరుపతిలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, ఫిబ్రవరి 4 మనం న్యూస్ :క్యాన్సర్ పై అనవసరమైన భయాన్ని విడిచిపెట్టి ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, తొలిదశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే పూర్తిస్థాయి నయం సాధ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తిరుపతి పట్టణంలో శ్రీకాళహస్తి ఇన్ స్టిట్యూట్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన వాకథాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా క్యాన్సర్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే ముందస్తు స్క్రీనింగ్, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ ను పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ క్యాన్సర్ కు సంబంధించిన లక్షణాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు.స్క్రీనింగ్ లో లక్షణాలు గుర్తించినప్పటికీ కొంతమంది భయంతో ఆసుపత్రులకు రావడం లేదని, క్యాన్సర్ విషయంలో ఎలాంటి భయం అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.తిరుపతి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ రీసెర్చ్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్, స్విమ్స్ వంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ ను స్టేజ్–1, స్టేజ్–2 దశలో గుర్తిస్తే దాదాపు వంద శాతం కోలుకునే అవకాశం ఉందన్నారు.పొగతాగడం, మద్యం సేవనం, ఊబకాయం, అసమతుల్య ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి కారణాల వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని, ఇవన్నీ నివారించదగిన కారణాలే నని తెలిపారు. ముఖ్యంగా యువత చిన్న వయసులోనే పొగాకు అలవాట్లకు బానిస కావడం భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు.మలంలో రక్తస్రావం, నోటిలో గాయాలు, చర్మంపై కొత్త మచ్చలు, మహిళల్లో అసాధారణ రక్తస్రావం, బ్రెస్ట్ లో గడ్డలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఏఎన్ ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు, ఆశా వర్కర్లను నిర్భయంగా సంప్రదించాలని సూచించారు.ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెరిగినట్లే క్యాన్సర్ పై కూడా సమాజంలో అవగాహన పెంచుకుంటే భయాన్ని జయించి సాధారణ జీవితం గడపవచ్చని తెలిపారు. క్యాన్సర్ అనే మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఎన్జీఓలు, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ మారథాన్ ను విజయవంతంగా నిర్వహించిన స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ డా. ప్రశాంత్ కు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు, వైద్య సిబ్బందికి, వాలంటీర్లకు మరియు పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

సనాతన ధర్మాన్ని నవతరానికి అందించాలి

- అర్చక శిక్షణా తరగతులను ప్రారంభించిన టీటీడీ ఇంచార్జ్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 4,మనంన్యూస్ :సనాతన ధర్మాన్ని నవతరానికి అందించాలని టిటిడి ఇంఛార్జ్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. వేలాది సంవత్సరాలుగా మన పూర్వికులు అందించిన శాస్త్రం, సంప్రదాయాలు, సనాతన వారసత్వ సంపదకు సాంకేతికతను జోడించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో బుధవారం ఉదయం నిర్వహించిన అర్చక, పరిచారిక మరియు వేదపారాయణందారుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఈవో మాట్లాడుతూ, టీటీడీ పరిధిలోని వివిధ ఆలయాలలో విధులు నిర్వహిస్తున్న 35 మంది అర్చకులు, పరిచారకులు మరియు 15 మంది వేద పారాయణదారులకు మూడు రోజులపాటు పునఃశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్చకులు, పరిచారకులు, వేద పారాయణదారులు నిత్యం నిర్వహించే కైంకర్యాలను మరింత శుద్ధిగా, నియమబద్ధంగా నిర్వహించేందుకు ఈ పునఃశ్చరణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న కొత్త అంశాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు. శ్రీ ఆదిశంకరాచార్యులు, శ్రీ రామానుజాచార్యులు, శ్రీ మధ్వాచార్యులు వంటి మహనీయులు కాపాడుతూ వచ్చిన సనాతన సంప్రదాయాన్ని భక్తులకు, సమాజానికి చేరవేయడంలో ఈ శిక్షణా తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ తరగతులలో ఆగమ పరిచయం, ఆగమాలు, వైఖానసం, నిత్య పూజ విధానం, పంచసూక్తాలు, సంధ్యావందనం, గోత్రప్రవరలు, అగ్ని ప్రతిష్టాపన, నవ్యశేషాంశములు, అష్టోత్తర, ఆశీర్వచన మంత్రాలు, ఉచ్ఛరణ సంస్కృత పరిజ్ఞానం, కల్యాణోత్సవంలో లాజహోమ ప్రధాన హోమాలు, తిరుమల శ్రీవారి ఆలయ ఉత్సవాలు, సంప్రదాయాలు, బ్రహ్మోత్సవం, అర్చకుల లక్షణాలు, విధులు, పవిత్రోత్సవం ప్రాముఖ్యత, గృహ అర్చన, బింబ ప్రతిష్ట, వైశిష్ట్యం, జ్యోతిష్య శాస్త్రం, నిత్యార్చన, శిక్షణ నిర్ధారణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ అనంతరం శిక్షణ తీసుకున్న వారు ఏమి నేర్చుకున్నారు, ఇంకా ఏమి నేర్చుకోవాలో తదితర అంశాలపై ఫీడ్ బ్యాక్ సేకరించి తదనుగుణంగా మాడ్యూల్స్ రూపొందించాలని సూచించారు. అనంతరం వేద విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ, అర్చకులు, పరిచారకులు, వేద పండితులకు శిక్షణా కార్యక్రమాలు తప్పనిసరిగా నిరంతరం నిర్వహించాలన్నారు. ఈ శిక్షణల ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం లభించడమే కాకుండా, భిన్నమైన అభిప్రాయాల పరస్పర మార్పిడి ద్వారా నూతన ఆలోచనలు వెలుగులోకి వస్తాయని వివరించారు. అటు తర్వాత శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రోక్త బ్రహ్మోత్సవానుక్రమణికా పుస్తకాన్ని టిటిడి ఇంఛార్జ్ ఈవో ఆవిష్కరించారు. అనంతరం మానవ నిత్య జీవితంలో వేదాల విశిష్టతను, యోగా ప్రాముఖ్యత తెల్పేలా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించారు. తిరుమల ఆలయ తరహాలో టిటిడిలోని అన్ని ఆలయాలలో కైంకర్యాలు నిర్వహించేందుకు వీలుగా టిటిడి ఆధ్వర్యంలోని 61 ఆలయాలలో పనిచేసే అర్చక, పరిచారిక, వేదపారాయణం ఈ కార్యక్రమంలో టిటిడి వైఖానస ఆగమ సలహాదారు డా. భావనారాయణ చార్యులు, ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్యం అవధాని, వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పోకల భాస్కరుడు, శ్వేత ఇంఛార్జ్ డైరెక్టర్ సువర్ణమ్మ, డిప్యూటీ ఈవో (జనరల్) ఏ. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులపై కౌంటర్ కేసులు ఎత్తివేయాలి

- అక్రమంగా వసూలు చేసిన రూ. 26 కోట్లు ఫీజును తిరిగి చెల్లించాలి
- మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి.!
- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్.!!

తిరుపతి పిబ్రవరి 4 మనం న్యూస్ : మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోద్ లపై నమోదు చేసిన కౌంటర్ కేసులను పోలీసులు ఎత్తివేయాలని, నిందితుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని తిరుపతిలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్, ఎన్ ఎల్ ఎస్ ఏ, ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు ఆధ్వర్యంలో బుధవారం నాడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశ తీర్మానాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం మీడియాకు విడుదల చేశారు.మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ 26 కోట్లను తక్షణం విద్యార్థుల కుటుంబాలకు చెల్లించాలని, ప్రధాన నిందితులు మోహన్ బాబు, మంచు విష్ణు లతోపాటు ఘటనలో ఉన్న బౌన్సర్లు, ఇతర దోషులను అరెస్టు చేసి జైలుకు పంపాలని సమావేశం తీర్మానించింది. విద్యార్థులపై జరిగిన దాడి కిడ్నాప్ తదితర చర్యలను నిరసిస్తూ అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు బాలాజీ కాలనీలోనే జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మోహన్ బాబు మంచు విష్ణు లో దిష్టిబొమ్మలను దగ్ధం చేయటం జరుగుతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలలో విద్యాసంస్థల బంద్ జరుగుతుందని తిరుపతి లోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు బందుకు సంఘీభావం ప్రకటించి మూసివేయాలని నేతలు యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, సిపిఐ ఎంఎల్ తిరుపతి నగర కార్యదర్శి పి వెంకటరత్నం,ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య మాట్లాడుతూ మోహన్ బాబు విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల వద్ద అక్రమంగా 26 కోట్ల రూపాయలు ఫీజులు పేరుతో వసూలు చేయడాన్ని ప్రశ్నిస్తే కిడ్నాప్ చేస్తారా? అని ప్రశ్నించారు. మోహన్ బాబు నీచ సంస్కృతిని మానవతావాదులందరూ కూడా ఖండించాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థలో రౌడీలు, గుండాలు, బౌన్సర్లను పెట్టుకొని ప్రశ్నించిన వారిపై బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి చర్యలుకు పాల్పడుతున్నారని అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ను, యూనివర్సిటీ విద్యార్థినేత వినోద్ ను మోహన్ బాబు యూనివర్సిటీకి సంబంధించిన వారు వాహనాల్లో వచ్చి కిడ్నాప్ చేసి నేతలను తీవ్రంగా కొట్టారని, మోహన్ బాబునే ప్రశ్నించేంత గొప్ప వాళ్లా??? మా మాట వినకపోతే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. కిడ్నాప్ జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి, అడిషనల్ ఎస్పీ , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో కిడ్నాప్ విషయాన్ని సీరియస్ గా తీసుకొని కిడ్నాపర్లను పట్టుకొని... బాధితులను పోలీసులు రక్షించారని అన్నారు. ఫిర్యాదు చేసిన గంటలలోనే కిడ్నాపర్ల ను పట్టుకొని విద్యార్థి నేతలను కాపాడినందుకు కలెక్టర్, ఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రౌండ్ టేబుల్ సమావేశంలో అభినందనలు తెలియజేశారు.

కిడ్నాప్ కు పాల్పడిన యూనివర్సిటీ పీఆర్వో సతీష్ ను, బౌన్సర్లను ఈ సంఘటనకు కారకులైన మోహన్ బాబును, కుమారుడు విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నేతలపై తప్పుడు ఆరోపణలతో పెట్టిన కౌంటర్ కేసులను ఎత్తివేయాలని, విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.26 కోట్ల లను తిరిగి చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

వివాదాలకు కారణమవుతున్న మోహన్ బాబు యూనివర్సిటీ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోహన్ బాబు విద్యా సంస్థల వద్ద ప్రైవేట్ వ్యక్తులు హాస్టల్ నిర్మాణం చేసుకోవాలంటే ముందుగా మోహన్ బాబు పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి నెలా హాస్టల్ యజమానులు ఒక్కొక్కరు యాభై వేల రూపాయలు మోహన్ బాబుకు చెల్లించాలని తెలిపారు.

కిడ్నాప్ కు గురైన అక్బర్, వినోద్ మాట్లాడుతూ సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు తక్షణం స్పందించి పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎస్పీ, ఏ ఎస్ పిలు తక్షణం స్పందించిన ఫలితంగా ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలకు ఆహ్వానం.

- ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్,ఆలయ కార్యనిర్వహణాధికారి.

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 04,మనం న్యూస్: ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్య నిర్వహణ అధికారి టి. బాపిరెడ్డి ఆహ్వానించారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి టి బాపిరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ధర్మకర్తల మండల సభ్యులు కొప్పెర్ల నాగరాజు,గోపి నాద్,రాఘవయ్య,మురళి, డిప్యూటీఈవో కృష్ణారెడ్డి,రాజా, దేవస్థానం అర్చకులు వేద పండితులు రాజ వైదీశ్వరన్ రాఖీ స్వామి శివకుమార్ స్వామి, సుధాకర్ పాల్గొనడం జరిగింది.

లివర్ సమస్యతో బాధపడుతున్న తన బిడ్డను కాపాడండి...

- ఓ తండ్రి ఆవేదన... ఆర్థిక సహాయం కోసం వేడుకోలు..

మదనపల్లె, ఫిబ్రవరి 4,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం పోతబోలు గ్రామం దిగువ గాండ్లపల్లి చెందిన లక్ష్మీపతి కుమారుడు నిశాంత్ కుమార్ ప్రస్తుతము లివర్ ఫెయిల్యూర్ సమస్యతో బెంగళూరు లోని ST.జాన్స్ మెడికల్ కాలేజీ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడని ప్రస్తుతం అతని పరిస్థితి చాలా విషమంగా ఉందని మా కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం వలన సహాయం చేయవలసినదిగా తండ్రి లక్ష్మీపతి బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో ప్రజలను అభ్యర్థిస్తూ వేడుకున్నారు. ప్రభుత్వం తన బిడ్డను ఆదుకోవాలని తన బిడ్డ ప్రాణాలను నిలబెట్టాలని ఆవేదన వ్యక్తం చేశాడు. మదనపల్లిలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న తన అబ్బాయికి ఇటువంటి లివర్ ఫెయిల్యూర్ సమస్య వస్తుందని ఎప్పుడూ

4 లో

వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్రం బడ్జెట్

- మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత భారత్ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరుదైన ఖనిజాల అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన కృషి 'కేంద్ర బడ్జెట్ 2026–27'లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ బడ్జెట్ 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా, ముఖ్యమంత్రి ఆకాంక్షించిన 'స్వర్ణాంధ్ర–2047' దిశగా అడుగులు వేస్తోందన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏడీబీ నిధుల ద్వారా రూ. 1,088.91 కోట్లు, సమీకృత పట్టణాభివృద్ధికి రూ. 452.09 కోట్లు కేటాయించడం చంద్రబాబు సాధించిన భారీ విజయమని అభివర్ణించారు.రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్రం కొత్త ఊపిరి పోసిందన్నారు. అరకులో ట్రెక్కింగ్, హైకింగ్ మార్గాలను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడమే కాకుండా, పులికాట్ సరస్సులో పక్షుల్ని వీక్షించేందుకు 'బర్డ్ వాచింగ్ ట్రైల్స్'కు ప్రాధాన్యత నిచ్చిందన్నారు. మౌలిక వసతుల పరంగా పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ కోసం రూ. 800 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ. 500.99 కోట్లు, రహదారులు-వంతెనల పునర్నిర్మాణానికి ఎన్డీబీ ద్వారా రూ. 100 కోట్లు సాధించి చంద్రబాబు తన మార్క్ చూపించారన్నారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు రూ. 450 కోట్లు, విశాఖ పెట్రో యూనివర్సిటీకి గతంలో కంటే అధికంగా రూ. 302 కోట్లు కేటాయించడం విశేషమన్నారు.పారిశ్రామికంగా గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ. 1,000 కోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 100 కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. క్లస్టర్ స్థాయిలో మండలానికి రూ. 20 లక్షల చొప్పున 670 మండలాల్లో డీమార్ట్ తరహా కేంద్రాలు, కొబ్బరి, కోకో, జీడి మామిడి సాగుకు కేంద్ర సాయం లభించనుంది. విభజన కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి పదే పదే ప్రాజెక్టులు రాబట్టడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని చాటారని అన్నారు. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లాభపడిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు, కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చాణిక్యం..

- గుడిపాల మండల అధ్యక్ష పదవి తెదేపా కౌవసం
- 11 మంది ఎంటీసీల మద్దతుతో ఏకగ్రీవంగా ఎంపీపీ ఎన్నిక

గుడిపాల : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చాణిక్యంతో.. గుడిపాల మండల పరిషత్ అధ్యక్ష స్థానం తెదేపా (కూటమి ప్రభుత్వం) వశమైంది. మొన్నటి వరకు వైకాపా ఆధీనంలో ఉన్న ఎంపీపీ స్థానాన్ని ఎమ్మెల్యే చాకచక్యంగా వ్యవహ రించి.. మొత్తం ఎంపీటీసీ సభ్యులను కూటమికి మద్దతు ఇచ్చేలా చక్రం తిప్పారు. దీంతో బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల అధికారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు, ట్రైనీ కలెక్టర్ సమక్షంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో.. మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యుల్లో.. ఒకరు హాజరు కాకపోగా.. మిగిలిన 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా గుడిపాల ఎంపీటీసీ సభ్యులు గొళ్ల హరిప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కూటమి కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి..

ఎంపీపీ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెదేపా, కూటమి పార్టీల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వైకాపా ఎంపీటీసీ సభ్యులు ప్రభు త్వానికి మద్దతుగా నిలిచారన్నారు. గుడిపాల మండలంలో ప్రతిపక్షం లేకుండా చేయడంలో పార్టీ శ్రేణులు కష్టపడ్డాయన్నారు. అభివృద్ధి కోసం కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని గుడిపాల మండలాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గా ఎన్నికైన గొళ్ల హరిని అభినందించారు. అందర్నీ కలుపుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, భాజాపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, గుడిపాల మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బానాయుడు, సింగిల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, నాయకులు ధన సింగ్, బాల బాలసుబ్రమణ్యం యాదవ్, బాలాజీ నాయుడు, అనిల్, పీటర్, నాగరాజు యాదవ్, తెదేపా, భాజాపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి దేవస్థానంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన
లడ్డు మహా ప్రసాదం కల్తీ పై సమావేశం

- కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బీవీ నరేష్

కుప్పం ఫిబ్రవరి 4 మనం న్యూస్:తిరుమల తిరుపతి దేవస్థానం లోవైసిపి ప్రభుత్వంలో జరిగిన లడ్డు మహాప్రసాదం కల్తీ పై కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీకుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బీవీ నరేష్ ఈ సందర్భంగా డాక్టర్ బీవీ నరేష్ ఇంచార్జ్, పి ఓసి కాణిపాకం బోర్డు సభ్యులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో గత ప్రభుత్వ హయంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యకు బదులు రసాయానాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిగిన నెయ్యి తో కల్తీ లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించారని తిరుమల లడ్డు పవిత్రతనుదెబ్బతీసే విధంగా రసాయనంతో కూడిన నెయ్యి సరఫరా చేయడం జరిగిందని తెలిపారు,ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో ఒక్క చుక్క ఆవు పాలు లేకుండా, కృత్రిమ నెయ్యిని వినియోగించారని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ, వైసీపీ శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టిస్తూన్నారని తెలిపారు. త్వరలోనే వైసీపీ అబద్దాలను గ్రామ, మండల స్థాయిలో ప్రతీ గడపకు వివరిస్తామని మరియు ఈ కృత్రిమ నెయ్యి 2019 నుండి 2024 మధ్య వరకు సుమారు ఒక లక్షా 80వేల కేజీల కల్తీ నెయ్యి లడ్డు ప్రసాదం లో వాడారని తద్వారా వైసీపీ పెద్దలకు సుమారు 235కోట్లు లాభించాని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు కిషోర్, హరీష్, అమీర్ రెస్కో డైరెక్టర్, బాలు, శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ పవన్ కుమార్ గంగమ్మ గుడి డైరెక్టర్ పవన్ మహేష్ మరియు వీర మహిళాలు నవనీత, దివ్య, మౌనిక , సరసమ్మ, కస్తూరి, పార్టీ సీనియర్ నాయకులు సురేష్, చంద్రశేఖర్,మంజునాథ్ శెట్టి,చంద్ర,గణేష్,మునికృష్ణ,గజేంద్ర, మునెప్ప,రాజేంద్ర, పాల్గొన్నారు.

నేడు చలో పోతిరెడ్డి పాడు జరుగు సభకు విజయం చేద్దాం

- వైసీపీ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మాజీ జడ్పీ చైర్మన్లు సమావేశం
- కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకులను ఎండగడదాం
- భారీగా తరలిపోవాలని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యేలు. మాజీ జడ్పీ చైర్మన్. మండల కన్వీనర్. వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్
- పూతలపట్టు ఎమ్మెల్యేకి త్వరలో ప్రజలే బుద్ధి చెప్తారు.

బంగారుపాలెం ఫిబ్రవరి 4 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని బుధవారం మాజీ జెడ్పీ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా స్వగృహమునందు జరిగిన సమావేశంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమారు. లలితా థామస్. మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి. మాజీ సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి. వైయస్సార్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర. సోషల్ మీడియా మిధున యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. రాష్ట్రవడ్డెర సంఘం డైరెక్టర్అధ్యక్షులు. ముగిరేశ్వర. సుబ్రమణ్యం. మాజీ వైయస్సార్ పార్టీ యువత అధ్యక్షులు జగదీష్. సుబ్రమణ్యం. మాజీ సర్పంచి ఎం.బి.కృష్ణమూర్తి. బంగారుపాలెం మేజర్ పంచాయతీ వైస్ సర్పంచి కామరాజు. మాజీ ఉప సర్పంచ్ రఘు.తగ్గు వారి పల్లి సర్పంచ్ వాణి ప్రియ.మొగిలి వారి పల్లి సర్పంచ్ శ్రీనివాసులు. ఖాదర్ బాషా. జాకీర్. కుట్టి. పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున మాజీ జెడ్పీ చైర్మన్ ఎంవీ కుమార్ రాజా స్వగృహం నందు. చలో పొతి రెడ్డిపాడు పోస్టులను ఆవిష్కరించారు. నేడు జరుగు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకలను ఎండగట్టాలని సమావేశానికి వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరవ్వాలని తెలిపారు. అక్రమంగా కేసులు పెట్టి మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్. వారి ఇంటి పైన పెట్రోల్ పోసి నిప్పనించడం. ధ్వంసం చేయడము. వీరిని జైల్లో పెట్టడం కోడమీ ప్రభుత్వానికి మంచి ఇది కాదని అన్నారు. అంతకుముందు పూతలపట్టు ఎమ్మెల్యే మాజీ మంత్రిని అంబటి రాంబాబు పై మీడియా సమావేశంలో చెప్పు చూపించడం భావ్యం కాదని మాజీ ఎమ్మెల్యే వైయస్ఆర్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు. ఏమి హోదా వచ్చిందని మురళీమోహన్ వైయస్సార్ పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యం చేయడము. నోటికి వచ్చినట్లు ఈయన హీనంగా మాట్లాడడం. ఒక మాజీ మంత్రిని చెప్పు చూపించడం తగదని మీడియా సమావేశంలో డాక్టర్ సునీల్ కుమారు దోజ్జమెకుతారు. 19 నెలలోనే రాష్ట్రములో మద్యం దుకాణం షాపులు ఏరులై పారుతున్నది. ఎమ్మార్ప పైన 10 రూపాయలుఅధిక రేట్లుఅమ్ముతున్నారు. కూటమి ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల నిగ్గారని అనుకున్నారు. ఓటమి ప్రభుత్వం చేస్తున్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నారు. పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

స్మార్ట్ లైఫ్ స్టైల్ కు అంగళ్లులో కొత్త అడుగు..!!

- ఆధునిక జీవనశైలికి ఆత్యాధునిక లాండ్రీ సేవలు
- మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదేళ్ల విద్యా సాగర్ చేతుల మీదుగా ప్రారంభం

కురబలకోట, ఫిబ్రవరి 4,మనం న్యూస్: వేగవంతమైన జీవన శైలికి తగినట్లుగా ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందించాలన్న లక్ష్యంతో అంగళ్లులో సాయి శిల్ప లాండ్రి సర్వీస్ సెంబర్ ప్రారంభమైంది. మదనపల్లి సత్యసాయి రజక సంఘం అధ్యక్షులు నాగరాజు, సాయిశంకర్ అధ్వర్యంలో అంగళ్లు మిట్స్ యూనివర్సిటీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సర్వీస్ సెంటర్ ను మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదేళ్ల విద్యా సాగర్ బుధవారం ముఖ్య అతిధిగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అనుగుణంగా మనిషి లైఫ్ స్టైల్ మారుతోందన్నారు. పది మందిలో ప్రత్యేకంగా కన్పించాలని ఆశిస్తున్నారన్నారు. ఇందుకు అనుగుణంగా అంగళ్లు లో నూతనంగా ఏర్పాటైన నాగరాజు, సాయి శంకర్ అత్యాధునిక లాండ్రీ సెంటర్ వినియోగదారుల మన్ననలు అందుకోగలదన్నారు. నేటి రోజుల్లో లాండ్రీ సేవలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు.పరిసర ప్రాంతాల వారికి విద్యార్థులు, ఉద్యోగులు, హాస్టళ్ల నిర్వాహకులకు, కళాశాలలకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. విలువైన సమయం ఆదా అవుతుందన్నారు. దాంతో పాటు సకాలంలో నాణ్యమైన సేవలు అందిస్తారన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న అంగళ్లు ప్రాంతంలో ఇలాంటి ఆధునిక ల్యాండ్రీ సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామంగా చెప్పవచ్చన్నారు. చదువులు, ఉద్యోగం, వ్యాపారాలు, వత్తిడి జీవితం, పనుల బిజీతో గడిపే నేటి తరం దుస్తుల శుభ్రత కోసం ఇబ్బంది పడపడకూడదన్న ఉద్దేశ్యంతో ఇలాంటి ఆధునిక సేవలు అవసరంగా మారాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ ప్రారంభోత్సవంలో మిట్స్ యూనివర్సిటీ ప్రో చాన్స్ లర్ నాదేళ్ల ద్వారకనాథ్, గోల్డన్ వ్యాలీ విద్యా సంస్థల అధినేత ఎన్వి. రమణారెడ్డి, టిడిపి అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్, రజక సంఘం కీలక నాయకులు నాగయ్య, శ్రీరామ రజక సంఘం అధ్యక్షులు కెవి రమణ, ఎ. శ్రీనివాసులు, వెంకటలక్ష్మితో పాటు మదనపల్లి, తంబళ్లపల్లి నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు

క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవడం అసాధ్యం కాదు

- అవగాహనతో క్యాన్సర్ ను తరిమి కొడదాం! డాక్టర్ ప్రియాంక

పూతలపట్టు ఫిబ్రవరి 4 మనం న్యూస్: క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవడం అసాధ్యం కాదు అవగాహనతో క్యాన్సర్లు తరిమికొడదాం అంటూ పూతలపట్టు ప్రాథమిక వైద్యాధికారిణి ప్రియాంక సూచించారు బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూతలపట్టు లోని కల సిబ్బందితో ర్యాలీ నిర్వహించారూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం ప్రతిజ్ఞ వైద్య సిబ్బంది తో కలిసి సేయించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దుమపానం వొద్దు మద్యపానం వొద్దు క్యాన్సర్ లేని జీవితం ముద్దు పొగాకును వదిలేయండి క్యాన్సర్ ను జయించండి ముందే గురిస్థిస్తే క్యాన్సర్ నయం ఆరోగ్యమే మనకు వరం ఆరోగ్య కరమైన అలవాట్లు క్యాన్సర్ కు దూరం క్యాన్సర్ పట్ల అవగాహన ప్రాణాలను రక్షించే సాధనం అని నినాదాలతో ర్యాలీ సేసి అందరితో ప్రతిజ్ఞ సేయించారు ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహప్రసాద్ సూపర్ వైజర్స్ నూర్జాహన్ ధర్మేంద్ర ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎం లో సరిత దేవి రాణి ఆశలు విజయ పరాహాన్ విజయఎస్ వి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ ట్రైసైకిళ్ల పంపిణీ

గుడిపాల : గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అందించిన 20 చెత్త సేకరణ ట్రైసైకిళ్లను బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయం వద్ద సంబంధిత గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపైనా క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, చెత్త నుంచి సంపద తయారు చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బారాయుడు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్పర్శ లెప్రసీ అవర్నెస్ క్యాంపైన్ కార్యక్రమం

కుప్పం ఫిబ్రవరి 4 మనం న్యూస్: వికసిత్ భారత్ లో భాగంగా ఎన్.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని కొత్తఇండ్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఎస్ ఎల్ ఏ సి ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది స్పర్శ లెప్రసీ అవర్నెస్ క్యాంపైన్ లో భాగంగా స్కూల్ నందు పిల్లల కు లెప్రసీ వ్యాధి లక్షణాలు, తొందరగా గుర్తిస్తే లెప్రసీ వ్యాధి ని పూర్తి న య చేయ వ చ్చు, అంగవైకల్యం రాకుండా చూసుకోవచ్చు, బహుళ ఓషదా చికిత్స ద్వారా నయం చేయవచ్చు వివక్షత ను అంతం చేద్దాం, లెప్రసీ వ్యాధి గ్రస్థులని గౌరవిద్దాం అను నినాదం తో ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా ప్రపంచ క్యాన్సర్ దినం ను పురస్కరించుకొని క్యాన్సర్ రాకుండ ముందస్తు పరీక్షలు చేయాలనీ, ప్రజలు అందరు సరియైన జీవన శైలి పాటించాలని, తెలిపారు ఈ కార్యక్రమం లో డాక్టర్ సుభాష్ రాజా, డాక్టర్ సుధ రాణి, ఆరోగ్యసిబ్బంది ముత్తుకుమార్, బేబీ రాణి,స్నేహ, శోభా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, ఫిబ్రవరి 4,మనం న్యూస్ :తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్ర వ రి 8 నుండి 17వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేప థ్యంలో బుధ వారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు.కార్యక్రమంలో ఆలయ ప్ర త్యేకాధికారి డి. ఫ ణికుమార్ నాయుడు, సూప రింటెండెంట్ చంద్ర శేఖ ర్, ఆల య అర్చ కులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బి.ఆర్.డి చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్ లు ,పెన్నులు, పెన్సిల్ పంపిణీ

కుప్పం ఫిబ్రవరి 4 మనం న్యూస్: కుప్పం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బి.ఆర్. దొరస్వామి నాయుడు గారి 26వ వర్ధంతి సందర్భంగా గత నెల 14వ తేదీన ఇచ్చిన మాట మేరకు బి.ఆర్.డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో నిషికారు కాలనీ నందు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిను లకు ప్యాడ్లు, పెన్లు, పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది.పేద విద్యార్థుల భవిష్యత్తే తన ఆశయంగా జీవించిన బి.ఆర్. దొరస్వామి నాయుడు గారి ఆలోచనలుబుదవారం కూడా సేవ రూపంలో ముందుకు సాగుతున్నాయి అని పి కే యం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిడిపి పార్టీ 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, బెండన కుప్పంబాబు,రాజారాం,కదిరప్ప,భాస్కర్, నబి ఉల్లా, నాగభూషణం సాయికుమార్, రవి, స్వామి సార్ తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ – శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 04,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్,శ్రీకాళహస్తి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రాంచ్ మేనేజర్ యం.వెంకట రమణయ్య ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు,పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,డాక్టర్ అగర్వాల్ కంటి వైద్య హాస్పిటల్ శ్రీకాళహస్తి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది ఖాతాదారులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి,అవసరమైన చికిత్సపై సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ యం.వి.రమణయ్య,అసిస్టెంట్ మేనేజర్స్ అశోక్ గాంధీ,పవన్ కుమార్,డిసౌజ ఆదినారాయమూర్తి మరియు బ్రాంచ్ సిబ్బంది గౌతమీ, శ్రీనివాస్,అనూష,సాయి అఖిల్,ఏజ్ఞన్,అప్రైజర్ నాగరాజు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

గుడిపాల ఎంపీపీ తెదేపా కైవసం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సారథ్యంలో కూటమి విజయం11 మంది ఎంపీటీసీల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికఎంపీపీగా ఎన్నికైన గుడిపాల ఎంపిటిసి గోళ్ల హరిప్రసాద్ఇటీవలే అవిశ్వాస తీర్మానం ద్వారా వైకాపా ఎంపీపీ తొలగింపు

జిల్లా మామిడి ఉత్పత్తిదారుల ఆధ్వర్యంలో పురుగుల మందులు అంగడి ప్రారంభం

బంగారు పాల్యం ఫిబ్రవరి 4 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మేధర వీధిలో(పూజా జ్యూవెలరీ పక్క వీధిలో)బుధవారం జిల్లా మామిడి ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో పురుగుల మందులు, ఎరువుల అంగడిని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మామిడి ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి బ్రాంచిని ప్రారంభించామని మామిడి రైతులకు సరసమైన నాణ్యమైన మందులు ఎరువులను అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడి రైతుల ఉత్పత్తి దారుల చైర్మన్ వి.మునిచంద్ర నాయుడు,డైరెక్టర్లు ఎం.ప్రభాకర్,దేవరాజులు నాయుడు,కుమారస్వామి నాయుడు,చక్రపాణి రెడ్డి,కొందండయ్య,దొరస్వామి నాయుడు,ఎ.శాంతమూర్తి,రమేష్,హిందూ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

కార్వేటినగరం.పిబ్రవరి 4.(మనం న్యూస్) : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లి నందు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుప్రసన్న అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ఎలా ఏర్పడుతుంది, దాని లక్షణాలు ఏమిటి, ఆరోగ్యకర ఆహారం మరియు మంచి జీవనశైలి ద్వారా క్యాన్సర్ ను ఎలా నివారించ వచ్చో విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పొగతాగడం, మద్యపానం వంటి అలవాట్లు క్యాన్సర్ కు ప్రధాన కారణాలని తెలియజేశారు. అంబరీష్ (హెల్త్ అసిస్టెంట్) మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సల గురించి అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరీ పిహెచ్ ఎన్, చంద్రవల్లి – హెల్త్ సూపర్వైజర్, సుగుణ ఏఎన్ ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్యాన్సర్ పై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

శ్రీ కాణిపాకం వినాయక స్వామి గోసమ్రక్షణ నిత్తన్నదాన ట్రస్టులకు రెండు లక్షలు విరాళం ఇచ్చిన దాత

పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 4 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదాన గో సంరక్షణ ట్రస్టు కోసం 2 లక్షల116రూ రూపాయలు దాతలు బుధవారం ఆలయ ఏఈఓ రవీంద్రబాబుకు విరాళాన్ని అందించారు శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం - 1, లక్ష116 రూపాయలు చెక్కు గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం- 1 లక్ష-రూపాయలుచెక్కుదాత - శ్రీ శ్రీనివాసరావు, మల్లేశ్వరి నంది గ్రూప్ హోటల్స్, చిత్తూరుకు చెందిన వారు విరాళాన్ని అందించారు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

కుటుంబ కలలతో ఇంటి యజమాని మృతి

బంగారుపాలెం ఫిబ్రవరి 4 మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం రాత్రి కుటుంబ కలహాలతో రంగయ్య కుమారుడుఅశోక్ 65.. కుటుంబ కలహాలతోఫ్యాన్ కు ఉరేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతి చెందిన అశోకుని మృతి ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఒక భార్య కళావతి ఉన్నట్లు తెలిపారు. చెందిన అశోకుని బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పోస్టుమార్టం చేస్తున్నట్లు గ్రామస్తులు.

కళాకారుల సంక్షేమమే

- ధ్యేయంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నాట్య కళామండలి ట్రస్ట్ పనిచేస్తుంది: డాక్టర్ కత్తిరామలింగారెడ్డి.

పీలేరు ఫిబ్రవరి 4 మనం న్యూస్: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నాట్యకళా మండలి ట్రస్ట్ కళా కారుల సమావేశాలు పీలేరు ప్రధాన కార్యాలయంలో రెండు జరిగాయని మూడవ సమావేశం బుధవారం సంబేపల్లి శివాలయంలో జరిగిందని . ఈ సమావేశానికి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కత్తి రామలింగారెడ్డి, శ్రీనివాసులు ఉపాధ్యక్షులు, రామాంజనేయులు రెడ్డి ప్రధాన కార్యదర్శి, కృష్ణయ్య సంయుక్త కార్యదర్శి, మనోహర్ కోశాధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించా మని ఈ సమావేశంలో డాక్టర్ కత్తిరామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి కళాకారులు సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులు పంపిణీ ప్రమాద భద్రత సహాయ సహకారం కులమతాలకతీతంగా కళాకారులును ఏర్పాటు చేయడం వారికి శిక్షణ ఇప్పించడం ట్రస్టు ప్రధాన లక్ష్యమని కళావృత్తిని నమ్ముకున్న వారికి ప్రభుత్వము నుండి రుణసదుపాయాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలు కల్పించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కత్తి రామలింగారెడ్డి పీలేరులో మనం న్యూస్ తో అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు, రామ్మోహన్, ఎర్రయ్య నాయుడు, గాలి చంద్రయ్య, కొప్పుల చంద్ర జయం కృష్ణయ్య, రెడ్డప్ప, వెంకటనాగ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

కార్వేటినగరం.పిబ్రవరి 4.(మనం న్యూస్): కార్వేటి నగరం మండలం కత్తెరపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అగర్వాల్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 70 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు బ్యాంక్ మేనేజర్ రాజానీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రీజనలు మేనేజర్ కామేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు రామకృష్ణ జాహ్నవా షేక్ అబ్దుల్లా, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం అందజేసిన బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మిత్రుడు.

శ్రీకాళహస్తి, పిబ్రవరి 04,మనం న్యూస్. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అన్న ప్రసాదానికి బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మిత్రుడు.హైద రాబాద్ వాస్తవ్యులు మనోజ్,జ్యోతిర్మయిలులక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.బుధవారం డాక్టర్ చంద్రప్ప మిత్రులు మనోజ్, జ్యోతిర్మయి తమ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేశారు. వారికి చంద్రప్ప స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పిఆర్ఓ రవి వీరికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వీరు ఆలయ అన్నప్రసాద వితరణకు లక్ష రూపాయలు విరాళం డొనేషన్ కౌంటర్లో అందజేసి, ఆలయ ఈవో బాపిరెడ్డి చేతులు మీదుగా లక్ష రూపాయల రసీదును వీరికి అందించారు, కార్యక్రమంలో చంద్రప్ప కుమారుడు తరుణ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రెడిషనల్ డే సంబరాలు.

పుత్తూరు ఫిబ్రవరి 4 మనం న్యూస్: పుత్తూరు లోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజు ట్రెడిషనల్ సాంప్రదాయ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు కళాశాలలోని చైర్మన్ ప్రిన్సిపాల్ హెచ్ఓడిలు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు భారతీయ సాంప్రదాయ వస్త్రధారణతో కళాశాలకు విచ్చేసినారు అధ్యాపకులకు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు తంబోలా ఫోటో కాంపిటేషన్ మరియు మిస్టర్ అమిత్ సిద్ధార్థ పోటీలను నిర్మించారు ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా హెచ్ ఓ డి లు వివరించిన ప్రథమ ద్వితీయ తృతీయ విజేతాలను ఎంపిక చేశారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి చైర్మన్ అశోక్ రాజు ప్రశంసా పత్రాలతో నగదు బహుమతి ఫీల్డలు అందజేస్తారు ఈ కార్యక్రమంలో అశోక్ రాజు మాట్లాడుతూ పూర్వ మన పెద్దలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పర్వదిం చారని ప్రస్తుతం అది తక్కువ ముఖం పడుతుందని అందువలన విద్యార్థులను అధ్యాప కులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గురించి చెబుతూ వస్త్ర దారం పాటించవల సమాజంలో గౌరవం పెరుగుతుందని తెలిపారు సాయంత్రం ఓపెన్ ఆడిటో రియంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నాటక ప్రదర్శన డాన్సులతో అందరిని అలరించారు అలాగే టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి వివిధ క్రీడా పోటీలు తో గెలుపొందిన వారికి ప్రశంస పత్రాలు తో పాటు షీల్డలు అందజేశారు వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన ఎంపిక ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈనాటి కార్యక్రమంలో చైర్మన్ అశోక్ రాజు ప్రిన్సిపాల్ మధు జనార్దన్ రాజు హెచ్వోడీలు అధ్యాపకులు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యాప్రి గోల్డ్ లోన్ కంపెనీ బ్రాంచ్ ను ప్రారంభించిన కోడూరు బాలసుబ్రమణ్యం

తిరుపతి, ఫిబ్రవరి 4,మనం న్యూస్:తిరుపతి బైరాగపటిలా ప్రాంతంలో నూతనంగా ప్రారంభమైన క్యాప్రి గోల్డ్ లోన్ కంపెనీ బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరై బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడూరు బాలసుబ్ర మణ్యం మాట్లాడుతూ, క్యాప్రి గోల్డ్ లోన్ సంస్థ ప్రజలకు తక్కువ వడ్డీతో, పారదర్శకమైన సేవలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. స్థానిక వ్యాపారులు, మహిళలు, చిన్న వ్యాపారులకు ఈ సంస్థ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫీ (జోనల్ మేనేజర్), నవీన్ కుమార్ (రీజనల్ మేనేజర్), సురేష్ (ఏరియా మేనేజర్), ప్రశాంతి (బ్రాంచ్ మేనేజర్) పాల్గొన్నారు.అలాగే తెలుగు దేశం పార్టీ స్టేట్ సెక్రటరీ బుల్లెట్ల రమణ సహా పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలి

- ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ యాజమాన్యం

తిరుపతి ఫిబ్రవరి 4 మనం న్యూస్ : మృతి చెందిన విద్యార్థి సూసైడ్ నోట్ ఆధారంగా విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ సైన్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు . మంగళవారం రోజు 3/26 ఉదయం 12.45 నిమిషాల నుండి 1:00 లోపు రవి నిషేధ పారామెడికల్ సైన్సెస్ లో చదివే రుష్మాన్జలి అనే విద్యార్థిని సూసైడ్ నోట్ రాసి లైవ్ లో ఫోన్లో మాట్లాడుతూ ఫ్యాన్ కి ఉరేసుకోవడం జరిగిందని. జరిగిన ఐదు నిమిషాలకి కాలేజీ యాజమాన్యానికి తెలిసి పైకి వెళ్లి చూసిన అనంతరం వీడియో రికార్డింగ్ చేస్తూ,ఆ రూముని సీజ్ చేసి,అనంతరం కింద ఆసుపత్రికి తరలించడమైనదని చెప్పారు. అప్పటికే చనిపోయిం దని ఆసుపత్రి సిబ్బంది చెప్పారన్నారు. అనంతరం తల్లిదండ్రులకి తెలిపి,పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న ఆధారాలని సేకరించి, అక్కడ ఉన్న సూసైడ్ నోట్ స్వాధీనం పరుచుకొని, అక్కడున్న వస్తువులన్నిటిని షేర్ చేయడం జరిగిందన్నారు. ఇందుమూలంగా పోలీసు వారిని,పత్రికా మిత్రులను కోరడం ఏమనగా కచ్చితంగా పోస్టుమార్టం చేసి అనంతరం దీనిపై దర్యాప్తు కొనసాగించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆమె స్వహస్తాలతో రాసిన సూసైడ్ నోట్ ని రిలీజ్ చేయడం జరిగిందని యాజమాన్యం ప్రకటన ద్వారా ఆ పత్రాన్ని కూడా జతపరచడం జరిగిందని ఆ ప్రకటన లొ తెలిపారు.

5కె వాక్ ధాన్ లో పాల్గొన్న డా. మయూర్.

శ్రీకాళహస్తి, పిబ్రవరి 04,మనం న్యూస్. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తిరుపతిలో 5కె వాకథాన్నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (తిరుపతి జిల్లా) టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ సంయుక్తంగా 5కె వాకథాన్‌ను నిర్వహించారు. ఈ ర్యాలీ ఇందిరా మైదానం నుండి ప్రారంభమై గాంధీ రోడ్ మీదుగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.Skt 2, కార్యక్రమం లో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ మయూర్.

MSMEల డిజిటలైజేషన్‌లో కీలక పాత్ర పోషించిన

తిరుపతి ట్యాక్స్ ఎక్స్పర్టులను సత్కరించిన టాలీ సొల్యూషన్స్

- టాలీ 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' ఈవెంట్ లో భాగంగా, MSMEల డిజిటల్ మార్పుకు నాయకత్వం వహించిన 9 మంది ట్యాక్స్ ఎక్స్పర్టులకు సత్కారం

తిరుపతి,: భారతదేశంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థల (MSME) అకౌంటింగ్ మరియు నియమావళి అనుసరణ అవసరాలను మెరుగుపరచడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా స్వీకరిస్తున్న తిరుపతికి చెందిన పన్ను మరియు అకౌంటింగ్ నిపుణుల గణనీయమైన సహకారాన్ని, MSMEల కోసం భారతదేశంలో ప్రముఖ వ్యాపార ఆటోమేషన్ సాఫ్ట్ వేర్ అయిన టాలీ సొల్యూషన్స్ అధికారికంగా గుర్తించి అభినందించింది. GST ప్రాక్టీషనర్లు, అకౌంటెంట్లు, పన్ను న్యాయవాదులు మరియు ఇతర వృత్తిపరుల అసాధారణ సేవలను గౌరవించేందుకు, టాలీ సొల్యూషన్స్ 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా మూడు విభాగాల్లో మొత్తం 9 మంది ప్రతిభావంతమైన నిపుణులను సత్కరించి, MSME రంగానికి వారు అందించిన విలువైన సేవలు, వృత్తిపట్ల వారి అంకితభావం మరియు నిబద్ధతను గుర్తించింది.శ్రీ K. నాగేంద్ర గారు, అడిషనల్ కమిషనర్ (ST), రీజినల్ GST ఆడిట్ & ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీస్, తిరుపతి, శ్రీ J.V.M శర్మ గారు, అడిషనల్ కమిషనర్ (ST), అప్పిలేట్ అథారిటీ, తిరుపతి మరియు A. రవీంద్రనాథ్ రెడ్డి, జాయింట్ కమిషనర్ (ST), చిత్తూరు డివిజన్ సమక్షంలో విజేతలను సత్కరించారు. ఈ కార్యక్రమం మూడు కీలక విభాగాల్లో అత్యుత్తమ సేవలను గుర్తించింది. అకౌంటింగ్ మాస్ట్రో విభాగంలో, MSMEలకు 15 సంవత్సరాలకు పైగా సేవలందించిన అనుభవజ్ఞులైన వృత్తిపరులను సత్కరించింది. ఎమర్జింగ్ స్టార్ విభాగంలో, ఐదేళ్లలోపు ప్రాక్టీస్ అనుభవంతో మార్కెట్ లోని లోపాలను గుర్తించి తమ ఖాతాదారులకు సమర్థవంతమైన పరిష్కారాలు అందించిన కొత్త తరం GST ప్రాక్టీషనర్లను గౌరవించింది. టెక్ ఇన్నోవేటర్ విభాగంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి మెరుగైన ఫలితాలు అందిస్తున్న GST ప్రాక్టీషనర్ల కృషిని ప్రశంసించింది. MSMEల కోసం అకౌంటింగ్ మరియు టాక్సేషన్ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంలో సమాజం చూపుతున్న నిబద్ధతను ఈ కార్యక్రమం స్పష్టంగా చూపించింది. ప్రక్రియలను సరళీకరించడం మరియు పనితీరును మెరుగు పరచడం కోసం ఈ నిపుణులు డిజిటల్ సాధనాలు మరియు పరిష్కారాలను సమర్థవంతంగా వినియోగిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి నిరంతర కృషి మరియు సేవలను గుర్తించడమే లక్ష్యంగా టాలీ యొక్క ప్రత్యేకమైన 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' కార్యక్రమం రూపుదిద్దుకుంది.

ఈ కార్యక్రమంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, మిస్టర్ అనిల్ భార్గవన్, జనరల్ మేనేజర్-సౌత్, టాలీ సొల్యూషన్స్ ఇలా అన్నారు, "మైసూరులోని టాక్స్ అండ్ అకౌంటింగ్ కమ్యూనిటీ అందిస్తున్న గణనీయమైన సహకారాన్ని జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంపై వారి నిబద్ధత, నేటి డైనమిక్ వ్యాపార వాతావరణంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంలో మరియు MSMEలు స్థిరంగా వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషిస్తోంది. మా 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' కార్యక్రమం ద్వారా, అత్యుత్తమ వ్యక్తిగత మాత్రమే కాకుండా, పరిశ్రమ పురోగతికి దోహదపడుతున్న సమిష్టి కృషిని కూడా మేము గౌరవిస్తున్నాము. సాంకేతికత సేవ ఆధారంగా, అన్ని వ్యాపారాలకు దీర్ఘకాలిక వృద్ధి మరియు సమ్మతిని అందించే బలమైన వ్యవస్థను నిర్మించేందుకు మేము కలిసి నిబద్ధతగా ఉన్నాము."

అభివృద్ధి సంక్షేమతో కూడిన ప్రజాపాలనే నా లక్ష్యం

- ఎమ్మెల్యే పులివర్తి నాని
- ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లె బాట కార్యక్రమం
- మీ ఊరికి.....మీ పులివర్తినాని కార్యక్రమానికి విశేష స్పందన.

రామచంద్రపురం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో కూడిన ప్రజాపాలన సాగించడమే నా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని) అన్నారు. బుధవారం మండలంలోని రావిళ్లవారి పల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మీ ఊరికి....మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని అటహాసంగా ప్రారంభించారు. రావిళ్ళ వారిపల్లెలో టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రావిళ్ళవారిపల్లి, కమ్మపల్లి, గణేశ్వర పురం గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానన్నారు. ఏడాదన్నర కాలంలో చంద్రగిరి నియోజక వర్గంలో అవినీతి, అరాచకాలను అరికట్టి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని సమస్యలు లేని, అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, స్మశాన వాటికలు, ఆర్వో వాటర్ ప్లాంట్ లు, మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మీ ఊరికి..... మీ పులివర్తి నాని కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, రావిళ్ల గిరి నాయుడు, రమేష్, హరి, మధు, సురేష్, మునిరత్నం నాయుడు, మాజీ సర్పంచ్ మురళి నాయుడు, జయచంద్ర నాయుడు, వసంత్ కుమార్, బాబు నాయుడు, మహేష్, బాలాజీ, సురేష్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

మా షాపు వద్ద రోజూ గొడవలు చేస్తున్నారు

- సిండికేట్ లో చేరలేదని వేధింపులతో బాదిస్తున్నారు
- బాధితుడి సత్యనారాయణ రెడ్డి ఆవేదన

తిరుపతి ప్రెస్ క్లబ్ పిబ్రవరి 4 మనం న్యూస్ : ప్రభుత్వ నిభంధనలతో నడుపుతున్న మా మద్యం షాపు ముందు గొడవలు చేస్తూ అందరినీ భయభ్రాంతులకు గురించేస్తూ మావ్యాపారన్ని దెబ్బతీస్తున్నారని నాయుడుపేటలో కూటమి నేతల అక్రమాలు దౌర్జన్యాలు పెట్టరేగి పోతున్నాయని బాధితుడు సత్యనారాయణ రెడ్డి ఆరోపించారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. గంగాధర్ ప్రసాద్ , చైతన్య కృష్ణారెడ్డి ,రాకేష్ రెడ్డి, రాజేంద్ర, రఫీ కూటమినేతలు తమ అక్రమాలకు అడ్డుపడే వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతూ దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. నాయుడుపేట టౌన్ లో గతంలో 14 వైన్ షాపులు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ షాపుల ద్వారా మద్యం విక్రయించడమే కాకుండా మద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు తరలించి బెల్టు షాపుల ద్వారా విక్రయాలు సాగిస్తూ అధిక లాభం పొందుతున్నారన్నారు. ఇదే లాటరీలో బొబ్బు వెంకటరత్నం కు మద్యం షాపు లాటరీ ద్వారా లభించిందని ఆయన తాను భాగస్వామితో భాగస్వామితో ఆ షాపును నిర్వహిస్తున్నామన్నారు. నిబద్ధతతో ఎమ్మార్పీ రేట్లతో విక్రయాలు సాగిస్తూ ప్రభుత్వ నిబంధన మేరకు సమయం పాటిస్తున్నామన్నారు. దీంతో కూటమి నేతలు తమ పట్ల తులసిగా ప్రవర్తరించడంతోపాటు తమ షాపును వారి సిండికేట్ లో భాగస్వామ్యం కావాలని సూచించారన్నారు. వారి అక్రమాలలో తాను అంగీకరించ పోవడంతో తనపై కక్ష కట్టి అనేక రకాలుగా తప్పుడు కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికే తనపై 14 తప్పుడు కేసులు బనాయించాలని వాపోయారు. అంతేకాక కూటమినేతల మాటలు వినకపోవడంతో వారు పోలీసులతో కుమ్మక్కై తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ బాబి తో కుమ్మక్కై నిత్యం తనపై మూసుకుతూ నేల వారి 15000 రూపాయలు చెల్లించాలని ప్రస్తుతం 45000 తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐ తమను వేధించారని ఆరోపించారు. అంతేకాక తమ షాపుకు సమీపంలో కొందరు మద్యం బాట్లు విక్రయిస్తుంటే తామే విక్రయిస్తున్నామంటూ తమ మేనేజర్ పై తప్పుడు కేసులు పెట్టి వేధించారని పేర్కొన్నారు. సీఐ అడిగిన డబ్బులు 30,000 వేలు ఇస్తామని చెప్పడంతో సీఐ, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ ను పంపించి ఆ డబ్బులు తీసుకోవడం జరిగింది అన్నారు. ఇదే సమయంలో ఏసీబీ అధికారులు లంచం తీసుకున్న కానిస్టేబుల్ సీఐపై కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగిందన్నారు. దీని ఆసరాగా తీసుకుని కూటమినేతలు తమపై కక్షగట్టి నిత్యం దాడులకు పాల్పడుతూ చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు తమ ఆస్తులకు రక్షణ కల్పించి బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పిటిసి నానం ప్రిస్కిల్లా, ఎంపీపీ శేఖర్ రెడ్డి, బీసీ సెల్ నేత బాబు, వైసీపీ నేతలు వెంకటరత్నం, జితేంద్ర, గిరి రెడ్డి పాల్గొన్నారు.

విద్యాంజలిలో ప్రతి పాఠశాల నమోదు తప్పనిసరి

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యం పెంపే లక్ష్యం

రామచంద్రపురం:ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా నమోదు కావాలని సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్రావు తెలిపారు.బుధవారం మండలంలోని కోదండ రామాపురం వద్ద ఉన్న మేడ్జ్ పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని 34 మంది మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), రిసోర్స్ పర్సన్లు, సి ఆర్ ఎం టి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీసీ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ, విద్యాంజలి వెబ్ సైట్ లో పాఠశాలలకు అవసరమైన వందకు పైగా సేవలను ప్రధానోపాధ్యాయులు నమోదు చేస్తే, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి పాఠశాలల అవసరాలను తీర్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యాంజలి పోర్టల్ లో తమ అవసరాలను క్రమం తప్పకుండా నమోదు చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. విద్యాంజలి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అలాగే దాతలు తమ సేవలను విద్యాంజలి ద్వారా నమోదు చేసి పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడు తూ, పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు భాగస్వాములయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిక్షణలు, బోధన, ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు జ్ఞానం అందించి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చన్నారు.గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్ గదులు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యాంజలి పూర్తిగా స్వచ్ఛందంగా పాఠశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమని, ఈ పథకం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని కొంతమంది నిరుద్యోగులను మోసగిస్తున్నారని హెచ్చరించారు. ఈ విషయంలో నిరుద్యోగులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో , విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి,ఏ ఎం వో చంద్రశేఖర్ నాయుడు , సమగ్ర శిక్ష సీఎంఓ జి. సురేష్ , మరియు ఇతర సెక్టోరీయలు అధికారులు పాల్గొన్నారు

కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక వాయిదా

- రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరనాథ్ రెడ్డి వెల్లడి

బి.కొత్తకోట ఫిబ్రవరి 4 మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్షినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా సూరపువారిపల్లి ఎంపీటీసీ రాధా ప్రదీప్ రెడ్డిని తాత్కాలిక ఎంపిపిగా నియమించారు.బుధవారం ఎంపీపీ ఎన్నిక ఉన్నందున ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో గురువారం ఎంపీపీ ఎన్నిక నిర్వహించే విధంగా వాయిదా పడింది.ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా మదనపల్లె డీఎల్డీఓ బి.అమరథ్ రెడ్డి హాజరయ్యారు.

కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక వాయిదా

- రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరనాథ్ రెడ్డి వెల్లడి

బి.కొత్తకోట ఫిబ్రవరి 4 మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్షినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా సూరపువారిపల్లి ఎంపీటీసీ రాధా ప్రదీప్ రెడ్డిని తాత్కాలిక ఎంపిపిగా నియమించారు.బుధవారం ఎంపీపీ ఎన్నిక ఉన్నందున ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో గురువారం ఎంపీపీ ఎన్నిక నిర్వహించే విధంగా వాయిదా పడింది.ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా మదనపల్లె డీఎల్డీఓ బి.అమరథ్ రెడ్డి హాజరయ్యారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత.

- -ప్రముఖులను ఆహ్వానించిన ఆలయ ఏఈఓ మోహన్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం.

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 04,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆలయ ఏఈవో మోహన్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం కలిసి ప్రముఖులైన పులివర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యే, వెంకయ్య చౌదరి IRS అదనపు కార్యనిర్వహణ అధికారి తిరుమల తిరుపతి దేవస్థానం,రవి మనోహర్ తిరుమల ఆచారి, ASP తిరుపతి,విజయకుమార్ IRS, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్,తిరుపతి, సుబ్బారాయుడు SP, తిరుపతి ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులను పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మోహన్ పర్యవేక్షకులు నాగభూషణం ఆలయ పండితులు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళము

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 04,మనం న్యూస్: బిజెపితిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మిత్రులు మనోజ్,జ్యోతిర్మయిలు తమ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా చంద్రప్ప వారికి స్వాగతం పలికారు అనంతరం ఆలయ అధికారులు పిఆర్ఓ రవి వారికి స్వామి అమ్మవార్ల దర్శనం,వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వారు ఆలయ నిత్యాన్నదాన పథకానికి లక్ష రూపాయలు డొనేషన్ కౌంటర్లో అందజేసి, ఆలయ ఈవో బాపిరెడ్డి చేతులు మీదుగా లక్ష రూపాయల రసీదును వీరికి అందించారు.ఈ కార్యక్రమంలో చంద్రప్ప కుమారుడు తరుణ్, ఆలయ పిఆర్ఓ రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్క పై చిన్నాన్న కొడుకు దాడి.

చౌడేపల్లి ఫిబ్రవరి 4 మనం న్యూస్: వరుసకు చిన్నాన్న తనయుడు అయినటు వంటి తమ్ముడు అక్కను కత్తితో విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ యానాదిపాలెం కు చెందిన గంగులమ్మ 45 పై అదే గ్రామానికి చెందిన వరుసకు చిన్నాన్న తనయుడు నాగరాజా ఆస్తి విషయమై మంగళవారం రాత్రి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు గాయపడిన గంగుల మను 108 సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ ఆమె చావు బతుకుల మధ్య చికిత్స పొందుతుంది ఈ మేరకు గంగులమ్మ తండ్రి బీరప్ప ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు

లివర్ సమస్యతో బాధపడుతున్న తన బిడ్డను కాపాడండి...

(మొదటి పేజీ తరువాయి)

ఊహించలేదని కన్నీటి పర్యంతమయ్యాడు. తన బిడ్డ ప్రాణాలను కాపాడుకోవాలంటే సుమారు 30నుండి 40 లక్షల రూపాయలు వైద్యులు తెలిపారని అయితే తనకు అంత ఆర్థిక స్తొమత లేనందున పెద్ద మనసుతో దాతలు స్పందించి సహాయం చేయాలని కోరారు. అకౌంట్ నెంబర్ 338002000000292, ifsc కోడ్ IOBA0003380అకౌంట్ నేమ్ కందూరి ట్రేడర్స్బ్యాంక్ పేరు ఇండియన్ ఓవర్సెస్ బ్యాంక్అతని ఫోన్ పే నెంబర్ 9533675711

ఎవరైనా వారి యందు దయవుంచి సహాయం చేయవలసిందిగా కోరారు.

శక్తి క్షేత్రంబోయకొండ గంగమ్మ ఆలయంలో ప్రారంభమైన లక్ష కుంకుమార్చన.

చౌడేపల్లి జనవరి 4 మనం న్యూస్.: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో 1కుమార్చన సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు శక్తి స్వరూపిణి అయినటువంటి బోయకొండ గంగమ్మ ఆలయంలో వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో విషెస్ అభిషేకము అలంకరణ గావించారు అనంతరం డాలమెంటరీ హాలులో ఉత్సవ విగ్రహం ముందు 122 మంది దంపతులచే వేద పండితులు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు తొలి రోజున అమ్మవారి ఆలయంలో విశేష రీతిలో పుష్పాలంకరణ నిర్వహించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ భక్తి క్షేత్రంగా విరాజిల్లాలి మదనపల్లి డిఎస్పి మహేంద్ర.

బోయకొండ క్షేత్రంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు భక్తులపై దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా మదనపల్లి డిఎస్పి మహేంద్ర హెచ్చరించారు ఈ మేరకు బుధవారం బోయకొండ కింద మాంసపు దుకాణాలు నిర్వహించే వారిని అదే విధంగా యాత్రికులను తరలించే సుమోలు ఆటోల డ్రైవర్లను సమావేశం ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన ప్రసంగిస్తూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు వారి వల్లనే బోయకొండ అభివృద్ధి ఇక్కడ నివసించే వారి జీవితాలు బాగుపడతాయి కాబట్టి అలాంటి వారి పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ముఖ్యంగా మహిళల పట్ల గౌరవప్రదంగా ఉండాలన్నారు బోయకొండ కింద పని చేసే వారందరూ ఆధార్ కార్డు ఫోటో అడ్రస్ ఇచ్చి పోవాలని ఎవరైతే పనిలోకి ఉంటారో వారి పేర్లను క్రమం తప్పకుండా అక్కడ ఉన్నటువంటి పోలీసులకు ఇవ్వాలని ఆయన సూచించారు అనంతరం సూచనలు చేశారు. మటన్ దుకాణదారులు సుమో డ్రైవర్లు ఆటో డ్రైవర్లు అందరూ కూడా తగిన గుర్తింపు నంబర్లతో విధులు నిర్వహించాలని ఆయన కోరారు. పై తెలిపిన వారందరి వివరాలు పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఎస్సై నాగేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లి డి.ఎస్.పి మహేంద్రను సన్మానించిన పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు.

చౌడేపల్లి ఫిబ్రవరి 4 మనం న్యూస్... పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని మండలాలలో పనిచేయుచు న్న కార్యకర్తలు ఏరియా కోఆర్డినేటర్స్ చౌడేపల్లి సిఐ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా డి.ఎస్.పి మహేంద్ర. సిఐ సాయి ప్రసాద్., ఎస్సై నాగేశ్వర రావు. వీరిని చౌడేపల్లి. పోలీసు స్టేషన్లో దృశ్యాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విరు మాట్లాడుతూ ఉన్నతాధికారులతో ఎస్టీ యానాది విలేజ్ లందు బాల్య వివాహాల పైన చదువు విషయంగా ఆరోగ్య విషయం గా పరిశుభ్రత విషయం గా అవగాహన కల్పించాలని కోరి ఉన్నాము. ఈ కార్యక్రమాలలో జి సుబ్బరాజు పి శ్రీనివాసులు ఈ కృష్ణయ్య ఏ అమర్నాథ్ శ్రీనివాసులు హెచ్ హరి పాల్గొనడం జరిగినది..

రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

శాంతిపురం మండలం ఫిబ్రవరి 4 మనం న్యూస్: మండల పరిధిలోని మఠం శాంతంపల్లి గ్రామంలో బుధవారం మఠం శాంతంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులకు మండల తహశీల్దారు ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నూతన పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని,భూమి హక్కులు స్పష్టంగా ఉండటం ద్వారా రైతులకు భద్రత కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు చంద్ర శేఖర్,రాజేంద్ర, జయపాల్,బాబు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్,వీఆర్వో భానుమూర్తి, రైతులు పాల్గొన్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి డి.ఎస్.పి మహేంద్రను సన్మానించిన పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు. చౌడేపల్లి ఫిబ్రవరి 4 మనం న్యూస్... పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని మండలాలలో పనిచేయుచు న్న కార్యకర్తలు ఏరియా కోఆర్డినేటర్స్ చౌడేపల్లి సిఐ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా డి.ఎస్.పి మహేంద్ర. సిఐ సాయి ప్రసాద్., ఎస్సై నాగేశ్వరరావు. వీరిని చౌడేపల్లి. పోలీసు స్టేషన్లో దృశ్యాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విరు మాట్లాడుతూ ఉన్నతాధికారులతో ఎస్టీ యానాది విలేజ్ లందు బాల్య వివాహాల పైన చదువు విషయంగా ఆరోగ్య విషయం గా పరిశుభ్రత విషయం గా అవగాహన కల్పించాలని కోరి ఉన్నాము. ఈ కార్యక్రమాలలో జి సుబ్బరాజు పి శ్రీనివాసులు ఈ కృష్ణయ్య ఏ అమర్నాథ్ శ్రీనివాసులు హెచ్ హరి పాల్గొనడం జరిగినది..

అన్నమయ్య జిల్లా మదనపల్లి డిఎస్పి మహేంద్ర.

- సిఐ సాయి ప్రసాద్. ఎస్ఐ నాగేశ్వరరావు లను సన్మానించిన బహుజన సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు గుండ్లూరుకృష్ణమూర్తి. సన్మానించారు.

చౌడేపల్లి ఫిబ్రవరి 4 మనం న్యూస్.. మదనపల్లి డిఎస్పి మహేంద్ర ను.మర్యాదపూర్వకంగా పుంగనూరు రూరల్ సిఐ పోలీస్ సాయి ప్రతాప్ వారిని మరియు ఎస్సై చౌడేపల్లి పోలీస్ శాఖ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గం జిల్లా కార్యవర్గం మండల కార్యవర్గం కలవటమైంది చౌడపల్లి మండల పరిధిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పై జరిగే కేసులను సానుకూలంగా స్పందించాలని ఎక్కువ భూమి సమస్యలపైనే కేసులు వస్తున్నాయని దీని రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ చిత్తూరు సానుకూలంగా స్పందించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండ్లూరు కృష్ణమూర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండ్లూరు వేణుగోపాల్ చెక్కల శ్రీరాములు శ్రీరాములు మండల అధ్యక్ష కార్యదర్శులు వసంత పల్లిచెంగాలీరాయుడు శేఖర్ బాబు మరియు మండలకేవీపీస్ మండల అధ్యక్షులు వాసు గౌరవాధ్యక్షులు వసంతపల్లి రమణ గంగాధర

దారి సమస్యకు పరిష్కారం చూపిన తహశీల్దార్ నరసింహ కుమార్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్థులు

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 05: జా సమస్యల పరిష్కారం ద్వారా రహదారి సమస్య పరిష్కారం తహశీల్దార్ నరసింహ కుమార్ ప్రజల భూ సమస్యల పరిష్కరించి ప్రజల సమస్యల పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు తహశీల్దార్ నరసింహ కుమార్.మాధవరం గ్రామం వడ్డిపల్లి నుండి చాకిబండ గ్రామం వెళ్ళే రహదారి కారణంగా అక్కడున్న భూ హక్కు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజా సమస్యల పరిష్కారంలో పిర్యాదు చేశారు.అక్కడ నెలకొన్న సమస్యను జిల్లా కలెక్టర్ నితీష్ కుమార్,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జేసి శివనారాయణ శర్మ,ఆర్డీవో శ్రీనివాసులు ల ఆదేశాలు మేరకు గ్రామ రైతులతో సుదీర్ఘ చర్చలు జరిపి అక్కడ నెలకొన్న సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు.వందల సంవత్సరాల గా ఎంతో మంది ఇబ్బందులు పడుతున్న రైతులకు సమస్య పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వానికి,రెవెన్యూ అధికారులకు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు....

యువత చదువుతో పాటు క్రీడల్లో విశేషంగా రాణించాలి క్రికెట్ పోటీలను నిర్వహించిన ఆర్గనైజర్లకు అభినందనలు..

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 05*రాయచోటి పట్టణం కాలేజీ గ్రౌండ్ నందు ఆర్ పి ఎల్ ఫైనల్ మ్యాచ్ లో పాల్గొని విన్నర్,రన్నర్ లకు ట్రో పిలతో పాటు ప్రైజ్ మనీలను అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేసిన ఆర్గనైజర్లు యువత చదువుతోపాటు క్రీడల్లో విశేషంగా రాణించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆర్పిఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారికి ఆర్గనైజర్లు ఘన స్వాగతం పలికారు ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన విన్నర్ రన్నర్లకు ట్రోఫీలతో పాటు ప్రైజ్ మనీలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం క్రీడలు ప్రోత్సహించేలా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. రాయచోటిలో త్వరలో అత్యాధునిక హంగులతో క్రీడామైదానం ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నెలరోజుల పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతమైన వాతావరణంలో క్రీడాకారులలో క్రీడా నైపుణ్యం పెంపొందించేలా క్రికెట్ క్రీడలను ఏర్పాటు చేసిన ఆర్గనైజర్ లను వారు ప్రత్యేకంగా అభినందించారు

వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలో చేరిన 100 ముస్లిం కుటుంబాలు

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 05ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది పార్టీలో చేరిన వారందరికీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రాయచోటి పట్టణంలో పలువురు ముస్లిం నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముస్లింలకు ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ నుంచి టిడిపిలోకి భారీ ఎత్తున వలసలు వస్తున్నారన్నారు.నేడు రాయచోటి పట్టణంలోని ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో 100 మైనార్టీ కుటుంబాలు టీడిపీ లో చేరడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ మస్తాన్ బి, టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరబాషాఆసిఫ్ ఉల్లా ఖాన్ కొలిమి హారుణ్ భాష అజాం తుల్లా ఖాన్ అత్తావుల్లా పలువురు మైనార్టీ టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కామాక్షి సమేత సిద్ధేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వానం

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 05: కలకడ మండల కేంద్రంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత సిద్ధేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 13వ తేదీ శుక్రవారం రాత్రి జరిగే మయూర వాహన ఊరేగింపు మహోత్సవానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ సంఘం నాయకులు మరియు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు

కలకడ బలిజ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా పిటిఎం శివప్రసాద్ జన్మదిన వేడుకలు.

మదనపల్లి ఫిబ్రవరి 4 మనం న్యూస్.:మదనపల్లి దేవత నగర్ లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉదయం అల్పాహారం అందజేసిన వారు బాస్ వ్యవస్థాపకులు బీసీ కే పార్టీ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదనపల్లి జిల్లా సాధన కోసం ఉద్యమాలు చేపట్టిన పి టి యమ్ శివ ఆయనకి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రయం పొందుతున్న నిరాధారణ గురైన పిల్లలు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సమస్య జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ ఈనాడు మదనపల్లి రావడానికి కృషిచేసిన పిటిఎం శివ ఎప్పుడు మాకు స్ఫూర్తిదాయకులే అని తెలియజేసి ఆయనకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

మోహన్ బాబు విద్యాసంస్థల్ని రద్దు చేయాలి!

- ఆర్.పి.ఐ. దక్షిణ భారత అధ్యక్షులుపి. అంజయ్య డిమాండ్!

తురుపతి పిబ్రవరి 4 మనం న్యూస్ : బాబు విద్యాసంస్థలను చేయాలని రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారతదేశ అధ్యక్షులు అంజయ్య డిమాండ్ చేశారు. మోహన్ బాబు విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ మరియు పేద విద్యార్థిని,విద్యార్థుల వద్ద సుమారు 26 కోట్లను అక్రమ పద్ధతిన వసూలు చేయడాన్ని ఉన్నత న్యాయస్థానం తప్పు పట్టి తక్షణం తిరిగి ఆ డబ్బును విద్యార్థులకు చెల్లించాలని చెప్పిన విషయం తెలిసిందే,తిరిగి చెల్లించనందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు అక్బర్, వినోద్ లు ప్రశ్నించినందుకు నాయకులను కిడ్నాప్ చేసి, తన రౌడీలు, బౌన్సర్స్ ద్వారా కిరాతకంగా కొట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని మోహన్ బాబు విద్యాసంస్థలను రద్దు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి. అంజయ్య ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఇతని విద్యాసంస్థల ప్రాంతంలో ఎవరు ప్రైవేటు వ్యక్తులు హాస్టల్స్ నడపాలన్న ప్రతి విద్యార్థి నుండి 1000 రూపాయల చొప్పున వసూలు చేసి ఇవ్వాల్సిందే ప్రతినెల మామూలు కూడా ఇచ్చుకోవాల్సిందే అంతేకాకుండా చిన్న చిన్న వ్యాపారస్తులను కూడా వదలడు మోహన్ బాబు కుటుంబంలో బర్తడే లకు ఈ సిరువ్యాపారులు నాణ్యమైన భారీ కటౌట్స్, ఫ్లెక్సీలు తయారు చేయించి మోహన్ బాబు కాలేజీ ప్రాంగణంలో ప్రతిష్టించాల్సిందే ఎవరు వ్యతిరేకించిన షాపులు మూసుకోవాల్సిందే. క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తూనే ఉండాలి.ఎస్సీ,ఎస్టీ, బీసీ ,విద్యార్థులకు ప్రభుత్వ ఇస్తున్న స్కాలర్షిప్ కూడా తిరిగి విద్యార్థుల కు ఇవ్వకుండా సొంతంగా ఉపయోగించుకోవడం చాలా తీవ్రమైన విషయంగా భావిస్తున్నాము

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి గ్రామానికి కూత వేట దూరంలో ఉన్న మోహన్ బాబు విద్యాసంస్థల్లో జరుగుతున్న దుర్మార్గ చర్యలపై సమగ్ర విచారణ జరిపించి. ఎస్ఎఫ్ఐ విద్యార్థులను కిడ్నాప్ చేయించి తీవ్రంగా కొట్టిన మోహన్ బాబు పిఆర్వో సతీష్, మంచు విష్ణు మరియు వీరి గుండాలను తక్షణం అరెస్టు చేయడానికి తగు చర్యలు కోరుతున్నాము

అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం

- పీఏసిఎస్, బ్యాంక్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం

కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీ బ్యాంక్) చైర్మన్ నెట్టెం రఘురాం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి, బ్యాంక్ పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసిఎస్) మరియు వాటి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు పరిపాలనా, ఉద్యోగ సంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని పీఏసిఎస్ సంఘాల్లో సీఈఓ పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిపాలనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన ఉద్యోగులకు ఒకసారి ప్రత్యేక ప్రమోషన్లు పరిశీలించాలని కోరారు. అలాగే పలు గ్రామీణ పీఏసిఎస్ సంఘాలు డైలీవేజ్ సిబ్బందిపై ఆధారపడి పనిచేస్తున్నాయని, అర్హత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికి న్యాయబద్ధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేడీసీసీ బ్యాంక్ మరియు పీఏసిఎస్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పెంచితే అనుభవజ్ఞులైన సిబ్బంది సేవలు మరింత కాలం అందుబాటులో ఉంటాయని తెలిపారు. కొన్ని వేతనాలు "సస్పెన్స్ డ్యూ టు అకౌంట్" కింద నిల్వ ఉండటంతో ఆర్థిక లావాదేవీల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని, వాటిని క్రమబద్ధీకరించేందుకు తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన కోరారు. అవసరమైన విద్యార్హతలు పొందేందుకు గతంలో ఇచ్చిన గడువును మరికొంత కాలం పొడిగిస్తే గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఉద్యోగులకు ఉపశమనం కలిగి, వారి ఉద్యోగ భద్రత కాపాడబడుతుందని వివరించారు. ఈ వినతులు ఉద్యోగుల ప్రయోజనాలతో పాటు గ్రామీణ సహకార వ్యవస్థ బలోపేతానికి, రైతులకు నిరంతర సేవలందించేందుకు దోహదపడతాయని నెట్టెం రఘురాం తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినతులను శ్రద్ధగా విని, సంబంధిత శాఖలతో పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నెట్టెం రఘురాం వెల్లడించారు.